ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 24.04.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆర్టీసీ జేఏసీ నేతలతో రాష్ట్ర సచివాలయంలో కీలక సమావేశం జరుగుతోంది.

2. ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

3. ఖరీఫ్ సీజన్ కోసం మే 15వ తేది లోగా విత్తనాల సరఫరా పూర్తి చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

4. రాబోయే రెండు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

**BHATTI:**

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆర్టీసీ జేఏసీ నేతలతో రాష్ట్ర సచివాలయంలో కీలక సమావేశం జరుగుతోంది. ఈ భేటీలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లతో పాటు సీఎస్ రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముందుగా నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి సంతాపంగా మంత్రులు, అధికారులు, జేఏసీ నేతలు రెండు నిమిషాలు మౌనం పాటించి

శ్రద్ధాంజలి ఘటించారు. ఇప్పటికే 29 డిమాండ్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా, మిగిలిన మూడు కీలక అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. ఈ చర్చల ద్వారా సమ్మెకు ముగింపు పలకాలని ప్రభుత్వం భావిస్తోంది.

**PTC, HYD**

**KTR:**

గత రెండేళ్లుగా ప్రభుత్వం ఆర్టీసి కార్మికులను మోసం చేసిందని, ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యను ప్రభుత్వం చేసిన హత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అభివర్ణించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల అరెస్టులను ఖండిస్తూ రామారావు... బాధిత కుటుంబానికి మద్దతుగా నిలిచిన వారిని తక్షణమే విడుదల చేయాలని, డ్రైవర్ కుటుంబానికి కోటి రూపాయల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులు ధైర్యంగా ఉండాలని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు. ప్రభుత్వం తన హామీలను నెరవేర్చేలా, సమ్మెను పరిష్కరించేలా ఒత్తిడి తెచ్చేందుకు బీఆర్ఎస్ కార్మికుల పోరాటానికి మద్దతు ఇస్తుందని తారక రామారావు హామీ ఇచ్చారు.

DESK

**JUPALLY:**

ఆర్టీసి ఉద్యోగులు, కార్మికులు సంయమనం పాటించాలని, తొందర పాటు చర్యలకు పాల్పడవద్దని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. కార్మికుల డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ, సమ్మెను విరమింపజేసేలా ప్రభుత్వం వారితో చర్చలు జరుపుతోందన్నారు. కార్మికులు ప్రతిపక్షాల మాయలో పడవద్దని, గతంలో ఆర్టీసీ కార్మికుల ఆందోళనను ఉక్కుపాదంతో అణిచివేసిన చరిత్ర గత ప్రభుత్వానిదన్నారు. ప్రతిపక్షాలు ఆర్టీసీ కార్మికులను రెచ్చగొట్టడం మానుకోవాలని జూపల్లి సూచించారు.

**PTC, MNCL**

**TUMMALA:**

రాబోయే ఖరీఫ్ సీజన్ కోసం వ్యవసాయ శాఖ చేపట్టిన ప్రణాళికలను ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు సమీక్షించారు. ఈ సందర్భంగా బీపీటీ-5024, ఆర్ఎన్ఆర్-15048 వంటి అధిక దిగుబడినిచ్చే నాణ్యమైన వరి రకాలను అందించడంపై సమీక్ష జరిపారు. గతంలో ఎదురైన మార్కెటింగ్ సమస్యలను నివారించేందుకు, మే 15 లోగా విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలని, మే 4 నుంచి రైతు పండుగల సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

**DESK**

**POLICE STATION:**

రాజన్న సిరిసిల్లలోని రుద్రంగిలో రెండున్నర కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఆధునిక పోలీస్ స్టేషన్‌కు డీజీపీ బి. శివధర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. మావోయిస్టు శకం ముగిసినందున, దృష్టి ఆయుధాల నుండి సేవా ధృక్పధ ఆధారిత శిక్షణ వైపు మారుతుందని పేర్కొంటూ, పౌరులతో స్నేహపూర్వకంగా పోలీసింగ్ ఉండాలని డీజీపీ చెప్పారు. నేరాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని ఆయన ముఖ్యంగా ప్రస్తావిస్తూ, "అరైవ్ అలైవ్" కార్యక్రమం కింద పౌరులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, హెల్మెట్లు ధరించాలని కోరారు.

బైట్ ... డీజీపీ

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... శాంతిభద్రతల పరిరక్షణ, మాదకద్రవ్యాల నిరోధక ప్రయత్నాలలో పోలీసుల అంకితభావాన్ని కొనియాడారు. వేములవాడలో కొత్త ట్రాఫిక్ మహిళా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ఆయన డీజీపిని కోరారు.

**BYTE ... ADI SRINIVAS**

**PTC, RS**

**WEATHER:**

ఈరోజు నుంచి ఈనెల 26 వరకు మూడు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని

హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే మూడు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు 1 నుండి 2 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ సహా పలు జిల్లాలలో ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. ఇదే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందనీ తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

**DESK**

**CM:**

పర్యావరణవేత్త దుశ్చర్ల సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితి గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, సత్యనారాయణ త్వరగా కోలుకునేందుకు అయ్యే అన్ని ఖర్చులను ప్రభుత్వమే భరించేలా నిమ్స్ ఆసుపత్రిలో ఆయనకు మెరుగైన వైద్య చికిత్స కోసం అధికారులు ఏర్పాట్లు చేశారు.

**DESK**

**KAVITHA:**

బీఆర్ఎస్ తన మూల సూత్రాలు, ప్రాంతీయ గుర్తింపు నుంచి పక్కకు తప్పుకోవడం వల్లే ప్రస్తుత పతనానికి దారితీసిందని మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఆ పార్టీ ప్రజలతో బంధాన్ని తెంచుకుందని పేర్కొంటూ, అపరిష్కృత ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చడానికి, రేపు నూతన పార్టీని ప్రకటిస్తానని కవిత పేర్కొన్నారు.

DESK

**MEDAK:**

మెదక్, శివాయపల్లిలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు తోట లక్ష్మి గృహ ప్రవేశ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 750 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, వాటిలో 650 ఇళ్లలో ఇప్పటికే నివాసం ఉంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.

**PTC, MDK**

**పంచాయతీరాజ్ దినోత్సవం**

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీరాజ్ చట్టంపై అధికారులు అవగాహన కల్పించారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన తీర్మానాలు చేసి, గ్రామాల అభివృద్ధికి పాటుపడతామని ప్రతిజ్ఞలు చేశారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**URBAN FARMING:**

తెలంగాణ ఉద్యానవన శాఖ కూరగాయలు, చిరుధాన్యాల ప్రాసెసింగ్ పద్ధతులపై పట్టణ వ్యవసాయ శిక్షణా కార్యక్రమాన్ని ఈనెల 26వ తేదీ ఆదివారం నాడు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం హైదరాబాద్, నాంపల్లిలోని ఉద్యానవన శిక్షణా కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుంది. ఆసక్తి గలవారు 89 77 71 44 11 నంబరును సంప్రదించవచ్చు.

DESK

**EPFO:**

రంగారెడ్డి జిల్లా ఉద్యోగుల భవిష్యత్ నిధి సంస్థ EPFO, ఈనెల 27న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.45 గంటల వరకు "నిధి ఆప్కే నికాత్ 2.0" అనే జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

DESK

**MGNREGA:**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులలో ఉపాధి హామీ కూలీల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. భీమిని మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ఉదయం 11 గంటల్లోగా పని ముగించుకొని ఇళ్లకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పిటిసి, మంచిర్యాల

**BHADRADRI:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంక్షేమ శాఖ అంగన్‌వాడీ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంతో పోషణ పక్షోత్సవం 2026ను ముగించింది. ఈ ఏడాది చివరి నాటికి జిల్లాను పోషకాహారలోప రహితంగా మార్చడమే లక్ష్యంగా, ఏడాది పొడవునా నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని అదనపు కలెక్టర్ విద్యాచందన సిబ్బందిని కోరారు.

**PTC, BKGM**

**RAJANNA:**

రాజన్న సిరిసిల్ల అదనపు కలెక్టర్ గడ్డం నాగేష్ పలు ధాన్యం సేకరణ కేంద్రాలను తనిఖీ చేసి, వరి కొనుగోలు వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కేంద్రాలను వినియోగించుకోవాలని ఆయన రైతులకు సూచించారు.

**PTC, RS**

**INDIARAMMA HOUSES:**

హనుమకొండ కలెక్టరేట్ వద్ద ఎమ్మెల్యే నైని రాజేందర్ రెడ్డి 256 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. వరంగల్ పశ్చిమంలో ఇప్పటికే 2 వేల మంది లబ్ధిదారులకు 20 కోట్ల 80 లక్షల రూపాయలు జమ చేసినట్లు ఆయన తెలిపారు.

**PTC, WGL**

**JAC:**

ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్ అంత్యక్రియల విషయంలో పోలీసులు, ఆర్టీసీ జేఏసీ నాయకులు ఒక అంగీకారానికి రావడంతో ముత్తోజిపేట, నర్సంపేటలో ఉద్రిక్తతలు తగ్గాయి. డ్రైవర్ మృతదేహాన్ని RTC డిపోకు తరలించకుండా అధికారులు అడ్డుకోవడంతో తొలుత ఘర్షణలు చెలరేగినప్పటికీ, ఆ తర్వాత కుటుంబ సభ్యులు అంత్యక్రియలను నిర్వహించేందుకే నిర్ణయించుకున్నారు.

**DESK**

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 24TH APRIL, 2026**